# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

ఆదివారం 12 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 12, 2023 | MEDAK | పేజీలు : 12 PAGES


## రైతుబంధును అడ్డుకున్న కాంగ్రెస్‌ను బొంద పెట్టాలి

- 24 గంటలు కరెంటు కావాలా.. 3గంటలు కావాలా?
- 11సార్లు గెలిపించిన కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది?
- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మవద్దు
- బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే అసైన్డ్ భూములకు పట్టాలు
- రూ.400లకే గ్యాస్ సిలిండర్
- ఆడబిడ్డను.. ఆశీర్వదించండి
- గెలిపిస్తే..మరింత అభివృద్ధి చేస్తా
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి
- బ్రహ్మరథం పట్టిన చిన్నశంకరంపేట, రామాయంపేట మండలాల ప్రజలు



కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. రైతు బంధును అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. శనివారం రామాయంపేట మండలం లాక్యాతండా, పర్వతాపూర్, దామరచెర్వు, రాయిలాపూర్, చిన్నశంకరంపేట మండలంలోని జంగరాయి, చందాపూర్, మల్లుపల్లి, రుద్రారం, చందంపేట, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

– చిన్నశంకరంపేట/రామాయంపేట రూరల్, నవంబర్ 11

8

# కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమే



శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో భారీ ర్యాలీగా వెళ్తున్నా బీఆర్ఎస్ కార్యకర్తలు



చిప్పల్‌తుర్తి గ్రామంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, చిత్రంలో మదన్‌రెడ్డి

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

## కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ చెప్పే మాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ మండలంలోని ఆద్మాపూర్, జక్కపల్లి, చిప్పల్‌తుర్తి గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పేదల కోసం పని చేసే ప్రభుత్వమని, మ్యానిఫెస్టోలోని హామీలన్నీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. పల్లెప్రగతితో గ్రామాలు తండాల్లో అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు.

– నర్సాపూర్, నవంబర్ 11

- మ్యానిఫెస్టోలో ఉన్న హామీలన్నీ నెరవేరుస్తాం
- మహిళల సంక్షేమానికి అనేక పథకాలు
- పల్లెప్రగతితో గ్రామాలు, తండాల్లో అభివృద్ధి
- నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

5

# సీఎం సభకు భారీ ఏర్పాట్లు

## మెదక్ సీఎస్ఐ గ్రౌండ్‌లో సభాస్థలి

సుమారు 10ఎకరాల్లో సభ ఏర్పాటు

- సభా ప్రాంగణం సమీపంలోనే హెలిప్యాడ్
- 50 వేల మంది తరలివచ్చేలా జనసమీకరణ
- మెదక్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



మెదక్ సీఎస్ఐ గ్రౌండ్‌లో సీఎం సభాస్థలిని పరిశీలిస్తున్న మెదక్ ఎన్నికల ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

3

ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసే ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్ పిలుపునిచ్చారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఆయన తనయుడు కొత్త పృథ్వీరెడ్డితో కలిసి శనివారం రాయపోల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌హుస్సేన్ మాట్లాడుతూ.. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో చేయలేని అభివృద్ధిని కేవలం తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. బీజేపీ,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు 24గంటల విద్యుత్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మూడు గంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ కావాలా.. 24గంటలు కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ కావాలా ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు సీఎం కుర్చీకోసం పాకులాడటం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.

–రాయపోల్, నవంబర్ 11

బీజేపీ,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 24గంటల కరెంట్ ఇవ్వడం లేదు..

# ఆలోచించి ఓటేయాలి

సెంటర్ స్ప్రెడ్‌లో..

- చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి మానవత్వం లేదు
- అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటు
- మాటలతో ప్రజలను మోసం చేసిన ఎమ్మెల్యే రఘునందర్‌రావు
- మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్
- దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా రాయపోల్‌లో ఎన్నికల ప్రచారం
- గ్రామగ్రామాన ప్రజల నీరాజనం



రాయపోల్ మండలం ఎల్కల్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్, చిత్రంలో కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు పృథ్వీరెడ్డి